
పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । నెల్లూరు



# మురారిపల్లి చెరువుకు నీరు చేరేదెలా..?

ఆక్రమ ణలతో, త్రవ్వకాలతో కుంచించుకు పోయిన రాళ్ళవాగు పరివాహాకం

పిచ్చిచెట్లతో, చెత్తచెదారాలతో మూసుకుపోయిన వాగు లోతట్టు

రాళ్ళవాగు ఆలన పాలన గాలికి వదిలేసిన ఇరిగేషన్ శాఖ



స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం
పెన్ పవర్ జులై 29

మురారాపల్లిచెరువు రెండువేల ఎకరాలకు దోహదపడే అతిపెద్దచెరువు,ఈ చెరువును నమ్ముకుని కొన్నివందల కుటుంభాలు జీవనం సాగించేవి, పాలకుల, అధికారుల నిండు నిర్లక్ష్యానికి మురారిపల్లిచెరువు గుండెలు బీటలువారి ఎడారిని తలపిస్తుంది.అటవిప్రాంతంలో భారి వర్షం కురిసిందంటే వీరబద్రాపురం,గండిచెరువు నిండిపొంగిపొర్లి రాళ్ళవాగుద్వారా ఉధృతంగా ప్రవహించి మురారిపల్లిచెరువుకు చేరుతుంది. అసలు ఈ చెరువులో నీరు నిల్వఉంటే యర్రగొండపాలెం, మురారిపల్లి, గోళ్ళవిడిపి,మరియు పరిసర ప్రాంతాలలోని గ్రామాలలోని భూములలో నాలుగువందల అడుగులలో నీరు నిల్వఉండే పరిస్ధితి. అసలు మురారిపల్లి చెరువు పుణ్యామా అని ప్రతి రెండుసార్లు వరిపండించుకుంటుండగా, మిర్చి, బోప్పాయి, తదితర

తరువాయి 4లో..




## సాయిబాబాపై చేసిన అవినీతి ఆరోపణలపై
# చర్చకు సిద్ధమా!

*ఆగస్టు 3, ఉదయం గం. 11-00 లకు రథం సెంటర్ వద్ద చర్చకు ఏర్పాటు*

*- నాపై ఆరోపణలు రుజువు చేస్తే దేనికైనా సిద్ధం!*

*- నిరూపించలేని పక్షంలో నీవు దేనికి సిద్ధమో చెప్పండి అశోకబాబు!*



భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 29

భట్టిప్రోలు మండల పరిధిలోని లంక గ్రామాలలో పేకాట,కోడి పందాలను, మట్కా జూదాలను భట్టిప్రోలు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆడిస్తూ డబ్బులు సంపాదిస్తున్నాడని సోమవారం కూచిపూడి వైసిపి కార్యాలయంలో వేమూరు వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక బాబు ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి

4

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ విజ్ఞాపన

## రామాయపట్నం పోర్టు నిర్మాణం
# వేగవంతం చేయండి

కందుకూరు పెన్ పవర్, జూలై 29:

రాష్ట్ర వాణిజ్యానికి ప్రముఖమైన రామాయపట్నం పోర్టును త్వరగా పూర్తి చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం లోక్‌సభలో రూల్ నెంబర్ 377 ద్వారా ఆయన కేంద్రాన్ని కోరారు. రాష్ట్ర విభజన ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం, 13వ షెడ్యూల్ ప్రకారం మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను కేంద్రం చేపట్టాలని ఉందని, అందులో రామాయపట్నం వద్ద గ్రీన్‌ఫీల్డ్ డీప్-సీ పోర్ట్‌ను నిర్మించడం ప్రధానమైందన్నారు. రామాయపట్నం వద్ద రూ. 3,736 కోట్లు వ్యయంతో ఫేజ్-1 ప్రాజెక్ట్ చాలా కాలం క్రితమే పూర్తి చేయాల్సి ఉందని, సౌత్, నార్త్‌లో బ్రేక్‌వాటర్ పనులు గత సెప్టెంబర్‌లో పూర్తి కావాల్సి ఉందన్నారు. ఈ పోర్టులో పనులు దాదాపుగా నిలిచిపోయాయని ఎంపీ వేమిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఫేజ్ - 1 పనులు పూర్తయితే 4 బెర్తులు ఏర్పాటు అయ్యేవని, పోర్ట్‌లో సంవత్సరానికి 34 మిలియన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యం ఉండేదన్నారు. ఇక మొత్తం బెర్త్‌లు 19 కాగా.. ఈ పోర్ట్ యొక్క కార్గో హ్యాండ్లింగ్ కెపాసిటీ దాదాపు 140 మిలియన్ టన్నులు ఉంటుందన్నారు. కంటైనర్లు, బొగ్గు, బహుళ ప్రయోజనాల కోసం ఉపయోగించే ఇతర బెర్త్‌ల కోసం ప్రత్యేక బెర్త్‌లు ఏర్పాటు కావాల్సి ఉందన్నారు. ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడు రామాయపట్నం పోర్టు పనుల పురోగతిని సమీక్షించారని, ఈ పోర్టు పూర్తికి కేంద్ర ప్రభుత్వ సాయం అత్యవసరమని నిర్ణయానికి వచ్చారన్నారు. కావున దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల మంత్రి రామాయపట్నం పోర్ట్ పనులను సమీక్షించి, ఫేజ్ - 1 పనులు సమయానుకూలంగా పూర్తి చేసి, కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.




## ముటుకుల ప్రభుత్వాసుపత్రుల్లో
# మందుల్లేవ్..!!

పుల్లల చెరువు మండలంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి.

విషజ్వరాలతో ప్రజలు మంచంపడుతున్నారు.

మందులు అందుబాటులో అరకొరే

అత్యవసరమైనవి బయట కొనుగోలు చేయాల్సిందే

చివరకు ఫార్మశిస్ట్ కొరతే...

ఆర్థికభారంతో అల్లాడుతున్న పేదలు

గర్భిణులు, చిన్నారులకూ సక్రమంగా అందని వైద్యం

పుల్లలచెరువు పిహెచ్ సీలో సూపర్వైజర్స్ ఉన్న లేనట్లే.. లక్షలకు లక్షలు జీతాలు తీసుకుంటూ ఫీల్డ్ కు వెళ్లేదే లేదు ఎప్పుడు పిహెచ్ సి లోనే ?

ఫీల్డ్ డ్యూటీలు కూడా డాక్టర్ చూసుకోవాల్సిందేనా ??

పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 29

ప్రభుత్వ వైద్యశాలలను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా తీర్చిదిద్దుతాం అత్యవసర సేవలను అందిస్తాం. అని ప్రభుత్వం ప్రగల్భాలు పలికింది. పేదలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని బాకా ఊదింది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తే అదంతా ప్రచారార్భాటమేనని తేలిపోతోంది. ప్రభుత్వ వైద్యశాలల్లో మందుల కొరత వేధిస్తోంది. ముఖ్యంగా ముటుకుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సమస్య తీవ్రంగా ఉంది. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ప్రజలు వివిధ రకాల వ్యాధులతో వైద్యశాలలకు పరుగులు పెడుతుండగా అక్కడ చికిత్సలు అటుంచి అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. అనేక మందులను బయట కొనుగోలు చేయాల్సి రావడంతో ఆర్థిక భారం మోయలేక అల్లాడుతున్నారు.పుల్లల మండలం కేంద్రం,ముటుకుల గ్రామంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి.విషజ్వరాలతో ప్రజలు మంచంపడుతున్నారు.

తరువాయి 4లో..

## సైబర్ నేరాల పట్ల యువత
# అప్రమత్తంగా ఉండాలి..!!

బేస్తవారిపేట ఎస్సై నరసింహారావు



బెస్తవారిపేట,పెన్ పవర్ జూలై 29

బేస్తవారిపేట మండలంలోని ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని బెస్తవారిపేట ఎస్సై నరసింహారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల సైబర్ నేరాలు అధికమయ్యాయని ప్రజలు యువత ఎక్కువ మోసపోతున్నారని అన్నారు. ఓటిపి మోసాలతో పాటు, మీరు బంపర్ డ్రా గెలుచుకున్నారని, బహుమతులు గెలుచుకున్నారని కోన్ బనేగా కరోడ్పతి లో 25 లక్షలు గెలుచుకున్నారని వాట్సాప్‌లో వస్తున్న

తరువాయి 4లో..

## అర్హులైన జర్నలిస్టు పిల్లలకు
# 50% ఫీజు రాయితీ ఇప్పించండి..



జెసికి డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం వినతి..

స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,
ఒంగోలు జులై,29

జిల్లాలో అర్హులైన జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ ఇప్పించాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణను డెమొక్రటిక్ జర్నలిస్టు ఫోరం నేతల కోరారు.సోమవారం మీకోసం సమావేశ మందిరంలో జేసీను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం నాయకులు

తరువాయి 4లో..

మూడవ పేజీ తరువాయి

## ముటుకుల ప్రభుత్వాసుపత్రుల్లో

# మందుల్లేవ్..!!

కొన్నిచోట్ల టైఫాయిడ్ కేసులు కూడా నమోదవుతున్నాయి. వీటితోపాటు ఇతరత్రా వ్యాధుల బారిన పడి ప్రజలు ప్రభుత్వ వైద్యశాలలకు పరుగులు తీస్తున్నారు. అక్కడ కనీస సౌకర్యాలు అటుంచి మందు బిళ్లలు కూడా లేకపోవడంతో పడరానిపాట్లు పడుతున్నారు. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత తీవ్రంగా ఉంది. వైద్యులు చీటీలు రాసి ఇచ్చి పంపుతుండటంతో ఖరీదైన మందులు కొనుగోలు చేయడం పేదలకు భారంగా మారింది.

**ఫార్మశిస్ట్ లేదు...:** ముటుకుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రకాల మందులను అందుబాటులో ఉంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కానీ వాటిలో పదుల సంఖ్యలో కూడా ఉండటం లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫార్మాసిస్ట్ లేకపోవటంతో ఆసుపత్రిలో యేయే మందులు ఉన్నాయో యేయే మందులు లేవో ఆసుపత్రి సిబ్బందికి అవగాహన లేదు.ఆసుపత్రికి వెళ్లిన పేదలు వైద్యుడు రాసి ఇచ్చిన చీటీలు పట్టుకొని మెడికల్ షాపులకు వెళ్తున్నారు. ఖరీదైన యాంటీబయాటిక్స్ కొనుగోలు చేయలేని వారు రోజుల తరబడి మంచానికే పరిమితమవుతు న్నారు. దీనికితోడు వైద్య పరీక్షలు ఉపయోగించే వివిధ రకాల రసాయనాలు, పరికరాలు లేకపోవడంతో అనేక చోట్ల బయట ల్యాబ్‌లకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.

**గర్భిణులు, చిన్నారులకు ఇచ్చే మాత్రలు నిల్..!...:** ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసవాలను పెంచాలని ఆదేశిస్తున్న ప్రభుత్వం అందుకు అవసరమైన సౌకర్యాలు, మందులు అందుబాటులో ఉంచడంలో విఫలమవుతోంది. ప్రసూతి సేవలకు అవసరమైన ప్యాడ్స్ వంటివి కూడా ప్రభుత్వం సరఫరా చేయకపోవడంతో బయట కొనుగోలు చేయాల్సి వస్తోంది. బాలింతలు, గర్భిణులకు అవసరమైన మందులు కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో లేకపోవడంతో వారికి వైద్య సేవలు గగనమయ్యాయి. ప్రస్తుతం పుల్లల చెరువు మండలంలో వాతావరణ మార్పులతో ఎక్కువగా చిన్న పిల్లలు జలుబు, దగ్గు, జ్వరంతో నిత్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తున్నారు. ఒక వైద్యశాలలో సుమారు 50 ఓపీలు వచ్చాయంటే అందులో పది మంది వరకు పిల్లలు ఉంటున్నారు. అయితే జలుబు, దగ్గుకు ఇచ్చే టానిక్‌లు అందుబాటులో లేకపోవడంతో బయట కొనుగోలు చేయాల్సి వస్తోంది.

**ఆసుపత్రి అభివృద్ధి నిదులతో సరి...:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసరంగా వినియోగించేందుకు ఒక్కో కేంద్రానికి ప్రభుత్వం ఏటా రూ.1.75 లక్షలు మాత్రమే ఇస్తోంది. ఆ నిధులను ఏడాదిపాటు వినియోగించాల్సి రావడంతో అత్యవసరమైన మందులు కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ప్రచారం చేసుకోవడం తప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన మందులు కానీ, ఇతర మెటీరియల్ కానీ సరఫరా చేయడం లేదు. దీంతో వైద్యాధికారులు అత్యవసర మందులను చీటీపై రాసి బయట కొనుగోలు చేయాలని చెప్పాల్సిన పరిస్థితి వచ్చిందంటే ముటుకుల ప్రభుత్వ వైద్యశాల దుస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**వర్షాలు కురిస్తే పరిస్థితి ఏమిటో?...:** మండలంలో ఇప్పటి వరకూ వర్షాలు ఆశించినస్థాయిలో కురవలేదు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లోనే పలుచోట్ల సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. వర్షాలు ప్రారంభమైతే వీటి దాడి మరింత అధికమవుతుంది. విషజ్వరాలు, డెంగ్యూతోపాటు మలేరియా, డయేరియా వంటి వ్యాధులు విజృంభిస్తాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నెలకొన్న పరిస్థితి అటు వైద్యులను, ఇటు రోగులను ఆందోళనకు గురిచేస్తోంది. మున్ముందు పరిస్థితిని ఊహించుకొని వారు మరింత కలవరపడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పీహెచ్‌సీలకు అవసరమైన అన్నిరకాల మందులను అందుబాటులో ఉంచాలని ప్రజానీకం కోరుతోంది. అదేవిధంగా పుల్లలచెరువు పీహెచ్ సి పరిధిలో సూపర్వైజర్ స్టాప్ ముగ్గురు ఉన్నారు. ఈ ముగ్గురునీ 12 సచివాలయాలకు 3 క్లస్టర్ గా డివైడ్ చేయడం జరిగింది.. ఈ ముగ్గురు ప్రతిరోజు ఫీల్డ్ లో ఉండి ఏఎన్ఎంలు డ్యూటీ కి వస్తున్నారా లేదా వాళ్ల ఫీల్డ్ పని సక్రమంగా చేస్తున్నారా లేదా వెరిఫై చేయాలి. ఏఎన్ఎంలకు ఏదైనా ఆశవర్క లకు అర్థం కాకపోతే దగ్గరుండి చేపించాలి. చెప్పిన ఏఎన్ఎంలు పని చేయకపోతే ఏమైనా వారు తిరిగి మాట్లాడితే వారికి సోకాస్ నోటీసులు ఇవ్వాలి .. లేదా మెడికల్ ఆఫీసర్ కి ఇంటిమేషన్ ఇవ్వాలి. కానీ ఈ ముగ్గురు ఫీల్డ్ లో ఉండకుండా పిహెచ్ సిలో ఉంటున్నారనీ సమాచారం.దీనిపై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలకు కోరుకుంటున్నారు.

# మురారిపల్లి చెరువుకు నీరు చేరేదెలా..?

పంటలు పండించేవారు,పశువులకు కూడా ఈ చెరువు దాహార్తిని తీర్చేది.అయితే అధికారుల,నాయకుల నిర్లక్ష్యంతో, ఇరిగేషన్ శాఖ నిస్తేజంతొ మురారిపల్లిచెరువు విస్తీర్ణమే తన సహజత్వాన్ని కోల్పోయింది.1966లో ఈచెరువు నిర్మాణం చేపట్టినప్పటికి,పదులసార్లు చెరువుకు గండిపడటం గుత్తేదారులకు కాసులపంటను పండించింది.వరుణదేవుడు మబ్బుచాటున ముఖం చాటేయడంతొ,వానలులేక, నీరు పారక మురారిపల్లిచెరువుకు నీరురాకపోవడంతొ చెరువుఆయుకట్టుఅంత బీడైపోయి మురారిపల్లిచెరువును నమ్ముకున్న రైతులు వలసకూలీలుగా మారిపోయిన దుర్భర పరిస్దితి కథాంశంగా నిలిచింది.

**వరణుడు కరుణిస్తే నీరు చేరేదేలా...:** రాష్ట్ర వ్యాపితంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో,అకాలంగా ఏర్పడుతున్న వివిధ తుఫాను ప్రభావంతో నల్లమల అటవిప్రాంతంలో భారివర్షాలు కురిసిన మురారిపల్లి చెరువుకు నీరుచేరని పరిస్దితి నెలకొనడం తో రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.పందిళ్ళపల్లి దాటాక అక్రమంగా చెరువులో జరిపిన త్రవ్వకాలతో లొతైన గుంతలు ఏర్పడటం,కొందరు చెరువు పరిసర ప్రాంతాలను ఆక్రమించుకుని తమ భూములలో కలుపుకోవడంతో, రాళ్ళవాగు ఆక్రమణలచెరలో చిక్కుకుంది.రాళ్ళవాగు వెంబడి సుమారు ఇరవైమీటర్లు చెరువును మాయం చేయడం కూడా మురారిపల్లి చెరువుకు శాపంగా మారింది.గత ఐదేళ్ళలో వైసిపి ప్రభుత్వం ఇరిగేషన్ శాఖకు నిధులు కేటాయించకపోవడం,ఆశాఖకు పనులు కేటాయించకపోవడంతొ చెరువుభూములను ఆక్రమణదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూలంగా మార్చుకున్నారు.కర్ణుడిచావుకు సవలక్ష కారణాలున్నట్లు మురారిపల్లి చెరువుకు నీరుచేరక పోవడానికి నాయకులు,అధికారులు సృష్టించిన కృతిమ సమస్యలే కారణం.వేలాధి ఎకరాల భూములకు జీవం అందించే మురారిపల్లిచెరువుకు నీరు చేరాలంటే యుద్దప్రాతిపధికన ఉపాధిహామి పధకంలోనైన రాళ్ళవాగును అభివృద్ధిచేయాలని,లేకుంటే భవిష్యత్ తరాలకు మురారిపల్లిచెరువు అనే పెద్ద చెరువు గతంలో ఉండేదని చెప్పుకోకతప్పదు.ఇప్పటికైన కూటమి ప్రభుత్వం నీటిపారుదలశాఖకు జీవంపోసి రాళ్ళవాగు ఆక్రమణలను తొలగించి మురారిపల్లి చెరువుకు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

## సైబర్ నేరాల పట్ల యువత

# అప్రమత్తంగా ఉండాలి..!!

మెసేజ్లను చూసి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఇటీవల పెట్టుబడుల పేరుతో ప్రముఖ కంపెనీల పేర్లను అడ్డం పెట్టుకొని మోసం చేస్తున్నారని టెలిగ్రామ్ చానల్స్ లో పెట్టుబడి పెడితే పెట్టిన పెట్టుబడి కన్నా అధిక మొత్తంలో లాభాలు పొందవచ్చని ఆశ చూపిస్తూ వారిని మోసం ఇస్తున్నారని హెచ్చరించారు. అలానే అపరిచిత యాప్ లింక్ లు, ఆధార్ అప్డేట్ వంటి మోసాలు జరుగుతున్నాయన్నారు.కాబట్టి ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. అలానే ఉద్యోగాలు ఇప్పిస్తామని జరుగుతున్న మోసాలను దృష్టిలో ఉంచుకొని ప్రలోభాలకు లోను కాకుండా ప్రజలు సమస్ఫూర్తిగా వ్యవహరించాలని ఎస్ఐ నరసింహ రావు ప్రజలకు సూచించారు.ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. 24 గంటల్లోపు ఫిర్యాదు చేస్తే మీరు పోగొట్టుకున్న నగదును కోల్పోకుండా ఆన్లైన్లో నిలుపుదల చేసి తిరిగి నగదు వచ్చేలా చర్యలు తీసుకుంటామని నరసింహారావు తెలిపారు.

## సాయిబాబాపై చేసిన అవినీతి ఆరోపణలపై

# చర్చకు సిద్ధమా!

తూనుగుంట్ల సాయిబాబా పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా సోమవారం భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకుల సమక్షంలో సాయిబాబా విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీకి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన అశోక బాబు చీప్ గా మాట్లాడటం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని సాయిబాబా అన్నారు. ప్రతిసారి ఏదో ఒక వంక చూపి కొల్లూరు, భట్టిప్రోలు తదితర మండలాలలోని తెలుగుదేశం పార్టీ నాయకులను కించపరిచి మాట్లాడటం అశోకబాబు వక్ర బుద్ధికి నిదర్శనం అని సాయిబాబా అన్నారు. సాయిబాబాపై మోపిన ఆరోపణలకు బహిరంగ చర్చా వేదికను భట్టిప్రోలు లో ఏర్పాటు చేస్తా! ఆరోపణలు నిరూపించగలననే సత్తా ధైర్యం ఉంటే ఆధారాలతో రండి. ఆగస్టు మూడవ తేదీ రథం సెంటర్లో ఉదయం గం.11 గంటలకు చర్చా వేదిక ఏర్పాటు చేస్తానని, తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు, కార్యకర్తలతో సిద్ధంగా ఉంటా! మీరు మీ కార్యకర్తలతో చర్చకు రండి. నాపై ఆరోపణలు మీరు రుజువు చేయగలిగితే, అదే వేదికపై నేను ఉరి వేసుకోవటానికి సిద్ధమని, అలా నిరూపించ లేకపోతే మీరేం చేయగలరో చెప్పి చర్చా వేదిక రావలసిందిగా సాయిబాబా సవాల్ విసిరారు. నీ వృత్తి- అవినీతి, పిడుగురాళ్లలో చేసిన నీ భూదందా అందరికీ తెలుసని, నీ ప్రవృత్తి ప్రజలను రెచ్చగొట్టడం, కులాల మధ్య గొడవలు పెట్టడం ప్రజలకు తెలిసిందేనని సాయిబాబా అన్నారు. ఆగస్టు మూడవ తేదీన చర్చకు వచ్చేందుకు దమ్ముందా,మరి చర్చకు సిద్ధమేనా! చెప్పాలని సాయిబాబా పేర్కొన్నారు. మూడుసార్లు సీఎం గా చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను,మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఒకసారి మంత్రిగా చేసిన ఆనందబాబులను విమర్శించే స్థాయి నీకు ఉందా అంటూ వెటకారంగా మాట్లాడారు . కూటమి ప్రభుత్వం వచ్చి 55 రోజులు కాలేదు, ఇప్పుడే పథకాలు ఇవ్వటం లేదని గగ్గోలు పెడుతున్న మీరు రూ 3వేల పెన్షన్ను రూ 4వేలు చేసిన ఘనత చంద్రబాబుదేనని గుర్తించాలన్నారు. రూ 13 లక్షల కోట్లు అప్పు చేసి దిగిపోయిన జగన్మోహన్ రెడ్డి నేడు అసెంబ్లీకి రాకుండా మొఖం చాటు వేస్తున్నాడన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసిన ఘనత చంద్రబాబుద న్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు, ఉచిత ఇసుక ఇచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వంలో మీరు చేసిన అక్రమాలపై శ్వేత పత్రాలు విడుదల చేస్తుంటే మీ పార్టీ నాయకులకు అసెంబ్లీలో కూర్చోవడానికి కూడా దమ్ము లేకుండా పోయిందన్నారు. 151 సీట్లు గాను 11 సీట్లకు ప్రజలు పరిమితం చేస్తే నిబంధనలకు విరుద్ధంగా మీకు ప్రతిపక్ష హోదా కావాలా? కూటమి ప్రభుత్వం ఏర్పడిన 55 రోజుల సమయంలో రాష్ట్రంలో 36 మంది వైసీపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారని మీరు ఆరోపిస్తున్న నేపథ్యంలో వినుకొండ రషీద్ ఒక్కరినే పరామర్శ చేసి, మిగిలిన వారిని ఎందుకు పరామర్శించలేదని సాయిబాబా ప్రశ్నించారు? దీనికి సమాధానం చెప్పగలవా అశోక బాబు? దుర్మార్గాలు అక్రమాలు, దోపిడీలు, భూదందాలు రాష్ట్రవ్యాప్తంగా మీ ప్రభుత్వంలో జరిగిన విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, మీ పార్టీని రాష్ట్ర ప్రజలు మర్చిపోయే పరిస్థితి త్వరలో ఉందని, .మీ ప్రభుత్వ హయాంలోనే మా కుటుంబ సభ్యులపై దాడి చేయించిన సంస్కృతి మీది కాదా? .ఎవరు దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారో తెలుసుకోవాలి. నీ ఉనికి కాపాడుకోవడానికి ఎదుటివారిపై పనికిమాలిన విమర్శలు చేస్తే, మిమ్మల్ని మీ పార్టీని బంగాళాఖాతంలో కలపటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని గుర్తిస్తే మంచిది. మా నాయకుడు అవినీతిని దౌర్జన్యాలను ప్రేరేపించరు, వాటికి కేరాఫ్ అడ్రస్ వైసీపీ పార్టీ నాయకులే, వైసీపీ ప్రభుత్వం హయాంలో పంచాయితీలో 8 మంది టిడిపి సాను భూతిపరులను, ఫీల్డ్ అసిస్టెంట్ ను తొలగించిన చరిత్ర మీది. యానిమేటర్లను తొలగించామని మీరు చెప్పేది అంతా బూటకం, ఉపాధి హామీ పథకంలో మీ ప్రభుత్వ హయాంలో రూ 60 లక్షల దోపిడీ జరిగిన మాట అవాస్తవమా ! భట్టిప్రోలు గ్రామ పంచాయతీలో రెండు కోట్ల రూపాయల దోపిడీ జరిగిన మాట వాస్తవం కాదా అని సాయిబాబా సూటిగా ప్రశ్నించారు. మరో మారు గుర్తు చేస్తున్న అశోక్ బాబు, ఏది ఏమైనా నాపై నిందారోపణలు చేశారు కాబట్టి ఆగస్టు మూడవ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు రథం సెంటర్లో చర్చకు నేను సిద్ధం!మీరు చర్చకు సిద్ధమా! అని సాయిబాబా సవాల్ విసిరారు. ఈ సమావేశంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టు పిల్లలకు 50% ఫీజు రాయితీ ఇప్పించండి..



మాట్లాడుతూ జిల్లాలో వివిధ రకాలైన మీడియాలలో అనేక మంది పేద జర్నలిస్టు వృత్తిలో ఉన్నారని విద్యా హక్కు చట్టాన్ని అనుసరించి ఎస్సీ, ఎస్టీ,బిసి వర్గాలకు చెందిన జర్నలిస్టుల పేద పిల్లలకు 15% సీట్లు కేటాయించాలన్నారు.పేద వర్గాలకు చెందిన జర్నలిస్టుల చిన్నారులకు కూడా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజు రాయితీ ఇప్పించేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ విన్నపానికి అనుగుణంగా ఇంటర్మీడియట్, పాఠశాల విద్యా శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చి పేద జర్నలిస్టు కుటుంబాలలోని చిన్నారుల విద్యకు తోడ్పాటును అందించాల్సిందిగా కోరారు.రాష్ట్రంలోని వివిధ స్థానిక పత్రికలు ఆర్థిక స్తోమతి లేక పిడిఎఫ్ తో న్యూస్ పత్రికలు నిర్వహిస్తున్న చిన్న పత్రికలకు అక్రిడేషన్ తో ప్రామాణికం లేకుండా ప్రవేట్ స్కూల్లో జర్నలిస్టులు పిల్లలకు 50% రాయితీ ఇప్పించాలన్నారు.ప్రతి జర్నలిస్టు పిల్లలకు ఆరవ తరగతి నుంచి పదవ తరగతి తో పాటు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలలో కూడా 50 శాతం రాయితీని కల్పించాలన్నారు.జర్నలిస్టులు వృత్తిలో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ పిల్లల చదువుల అభ్యున్నతి కొరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రైవేటు విద్యాసంస్థలను 50% రాయితీ కల్పించాలని కోరారు.స్పందించిన జెసి ఆర్.గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈ విషయమై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి ఉత్తర్వులు జారీ చేయాలని డీఈఓ ఆదేశించారు.అదేవిధంగా జర్నలిస్టుల పిల్లల వివరాలను కూడా తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో డెమొకటి జర్నలిస్ట్ ఫారం జిల్లా నాయకులు డాక్టర్ ఎన్ రవికుమార్,బొడ్డు శ్రీనివాసరావు,పి.సురేంద్ర,యు. అశోక్, ఎస్.కె.నసీర్ అహ్మద్, మరియు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మల్లవరం పాఠశాల విద్యార్థులకు విందు భోజనం అందించిన వెంకట్రావు





**పొదిలి, పెన్ పవర్ జులై 29**

పొదిలి పట్టణ శివారులోని మల్లవరం గ్రామంలో గల మండల పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం నాడు మండల టిడిపి నాయకులు ఎర్రముడి వెంకట్రావు విందు భోజనం అందించారు కార్యక్రమంలో సోమవారం నాడు జరిగిన శుభ తిథి భోజనంలో భాగంగా ఆ పాఠశాల విద్యార్థులకు వెంకట్రావు పలావు, పెరుగు, లడ్డు, అరటిపండు లను అందించారు వెంకట్రావు పాఠశాల విద్యార్థులకు విందు భోజనం అందించినందుకు కృతజ్ఞతా భావంగా వెంకట్రావును జి రమణారెడ్డి శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాకర్ల శ్రీను, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీల నుండి నాణ్యమైన మొక్కలు రైతులకు సరఫరా చేయండి

ఉద్యాన శాఖ అధికారి శ్వేత





**పెన్ పవర్ కంభం జులై 29**

నర్సరీ యజమానులు నాణ్యమైన మొక్కలు పెంచి రైతులకు సరఫరా చేయాలని ఉద్యాన శాఖ అధికారి డి శ్వేత వెల్లడించారు.కంభం మండలం కందులాపురం గ్రామంలో ఉద్యాన నర్సరీలను ఉద్యాన శాఖ అధికారి శ్వేత తనిఖీ చేశారు. నర్సరీల నుండి నాణ్యత కలిగిన మొక్కలను రైతులకు సరఫరా చేయాలని కోరారు. తెగులు లేని నాణ్యత కలిగిన ఆరోగ్యకరమైన మొక్కలను ఉత్పత్తి చేయుట నర్సరీ యజమానుల బాధ్యత అన్నారు. కోకో పిట్ ట్రేలు నింపే ముందు ఒక కిలో వేప పిండి ఒక కిలో ట్రైకోడెర్మా విరిడి 300 కిలోల కోకోపీట్ లో కలుపుకోవాలి. ట్రేలు భూమిని తాకకుండా ఉండటం కోసం ముందుగా బెడ్లపై ఒక ప్లాస్టిక్ షీట్ ను పరిచి దానిపైన ట్రేలను అమర్చాలి. నారు ఎదుగుదలను బట్టి 5-7 రోజుల వ్యవధిలో 13.0.45 లేదా 19.19.19 3 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. అవసరాన్ని బట్టి 3 గ్రాములు సూక్ష్మ పోషక మిశ్రమాన్ని 1లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. కోకో పిట్ లో తేమను ఉంచాలి కానీ నిరంతరం నీరు ఉంచరాదు . నారుని పొలంలో నాటే వారం ముందు నుంచి క్రమేపి నీటి తడవడం తగ్గించడం ద్వారా మొక్కలను దృడపరుచుకోవచ్చు అన్నారు. రిజిస్ట్రేషన్ లేని నర్సరీలకు నోటీసులు ఇవ్వడం జరిగింది. ఉద్యాన విస్తరణ అధికారి వై సి హెచ్ శేషగిరి మరియు నర్సరీ యజమానులు ఉన్నారు.

# విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించాలి

### ప్రముఖ మానసిక తత్వవేత్త రాధాకృష్ణ

**పొదిలి, పెన్ పవర్ జూలై 29**

విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించాలని ప్రముఖ మానసిక తత్వవేత్త, దివంగత హైదరాబాద్ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు మనవడు మందుముల రాధాకృష్ణారావు చెప్పారు సోమవారం నాడు పొదిలి పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాల లో ఆయన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా రాధాకృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులు తమ తరగతి గదులను తరగని గనులుగా రూపొందించుకుంటూ, పరీక్ష లను పండుగలగా మార్చుకోవాలని అప్పుడే విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగి తమ తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలను సఫలం చేయగలరని ఆయన స్పష్టం



చేశారు ప్రముఖ మానసిక తత్వవేత్త అయిన రాధాకృష్ణారావు విద్యార్థులకు అవగాహన మయ్యే రీతిలో మాట్లాడుతూ వారిని ఎంతో ఉత్తేజపరిచారు విద్యార్థులు సోమరితనం, నిర్లక్ష్యం , అశ్రద్ధ లాంటి వాటిని విడనాడితే, ప్రణాళిక బద్ధంగా తమ చదువులను కొనసాగిస్తే



అమోఘమైన ఫలితాలను రాబట్టవచ్చని రాధాకృష్ణారావు సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం కె కుమార్, వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బోనం శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి అన్నప్రసాద భవన నిర్మాణానికి వితరణ



**కందుకూరు పెన్ పవర్, జూలై 29**

పట్టణంలోని కనిగిరి రోడ్డు నందు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం వెనక నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి అన్న ప్రసాద వితరణ భవనానికి కందుకూరు గ్రామ వాస్తవ్యులు డిప్యూటీ తాసిల్దార్ కాటా చెంచు రామయ్య ధర్మపత్ని చిన్నమ్మాయి వెంకట అనుదీప్, పూర్ణ అవినాష్ రూ. 1,00,116/-లు విరాళాన్ని అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులైన కాటా చెంచురామయ్య శ్రీ అయ్యప్ప స్వామి అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళం అందజేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారికి వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు నలబోతుల మురళి,వున్నం వీరాస్వామి, ఇస్కాల వెంకట నరసింహం, కాటా చెంచురామయ్య, దాసరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓణీలు మరియు పంచల బహూకరణ వేడుకలో పాల్గొన్న దర్శి నియోజకవర్గ టిడిపి యువనాయకుడు డా.కడియాల లలిత్ సాగర్



**దర్శి,పెన్ పవర్ జూలై 29**

కురిచేడు టౌన్ లోని వాణి కల్యాణ మండపం నందు టిడిపి నాయకులు పత్తి రామకృష్ణ - శ్రీమతి వెంకట నాగజ్యోతి కుమార్తె రుచిరా.. కుమారుడు వెంకట దినేష్ ల ఓణీలు మరియు పంచల బహుకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనాయకుడు డా,,కడియాల లలిత్ సాగర్ ఈ కార్యక్రమం లో కురిచేడు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పొదిలి శివారులో రోడ్డు ప్రమాదం

### వృద్ధుడి దుర్మరణం



**పొదిలి, పెన్ పవర్ జూలై 29**

పొదిలి పట్టణ శివారులో సోమవారం నాడు జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఒక వృద్ధుడు దుర్మరణం చెందారు పట్టణ శివారులోని పోతవరం గ్రామానికి చెందిన తిరుమల శెట్టి వెంకటేశ్వర్లు అనే 76 ఏళ్ల వృద్ధుడు మోపెడుపై పొదిలి వైపు వస్తుండగా వెనుక నుండి వస్తున్న ఒక టిప్పర్ లారీ ఢీకొన్నది ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మరణించారు సమాచారం తెలుసుకున్న పొదిలి పోలీసు ఎస్ ఐ జి కోటయ్య సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరుతనులను పరిశీలించారు అలాగే ప్రమాదంలో మరణించిన వెంకటేశ్వర్లు మృతదేహాన్ని శ్రమ పరీక్ష నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు ఈ సంఘటనపై ఎస్ ఐ కోటయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం చేసిన మానవ మృగాన్ని ను కఠినంగా శిక్షించాలి

**కావలి పెన్ పవర్ జూలై 29**

కావలి పట్టణం తుఫాన్ నగర్ కు 9 సంవత్సరాల బాలిక పై అదే ప్రాంతానికి చెందిన మహబూబ్ బాషా అనే 53 సంవత్సరాల వ్యక్తి లైంగిక దాడికి కి పాల్పడిన ఘటనపై దూదేకుల సంఘం తీవ్రంగా ఖండించారు. తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్ళిన సమయంలో ఒంటరిగా ఉన్న బాలికను వివస్త్ర ను చేసి అఘాయిత్యానికి పాల్పడిన మహబూబ్ బాషా అనే వ్యక్తికి మరణశిక్షపడే వరకు పోరాడుతామని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ మస్తానమ్మ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం తెలిపారు. బాలికకు వైద్య పరీక్షలు జరిపిన నిమిత్తం తల్లిదండ్రులను, బాలికను కలిసి ధైర్యం చెప్పారు మేమంతా మీకు అండగా ఉంటాం న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలిపారు. కుటుంబాన్ని ఓదార్చిన కార్యక్రమంలో సంఘ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్, కావలి పట్టణ అధ్యక్షులు ఖలీల్, చెన్నయ్య, రఫీ మహిళా విభాగం రాష్ట్ర సభ్యులు షేక్ దిల్షాద్, నెల్లూరు జిల్లా అధ్యక్షురాలు షకీరా ఉన్నారు.



# టిడిపి తీర్థం పుచ్చుకున్న చినలాటరిపి సర్పంచ్ శివపార్వతి

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరిక







**కందుకూరు పెన్ పవర్, జూలై 29**

గుడ్లూరు మండలంలోని చినలాటరిపి పంచాయతీ సర్పంచ్ మొగిలి శివపార్వతి, సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువా కప్పుకున్నారు. ఆమెతోపాటు భర్త మొగిలి లక్ష్మీనారాయణ, ఉప్పలపల్లి యలమందారెడ్డి కూడా పార్టీలో చేరారు. పంచాయతీలోని పెదలాటరిపి గ్రామానికి చెందిన శివపార్వతి, గత ఎన్నికల్లో వైసిపి మద్దతుతో సర్పంచ్ గా గెలిచారు. మొదటి నుంచి వైసీపీలో క్రియాశీలకంగా కొనసాగుతున్నారు. కాగా వీరికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. గ్రామాభివృద్ధికి సంబంధించి ఏ విషయమైనా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అంటేనే అభివృద్ధికి చిరునామా అని, చంద్రబాబు నాయుడు రాష్ట్రం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం పడుతున్న తపన చూసి వైసీపీ నుంచి అనేకమంది టిడిపిలో చేరేందుకు బయటకు వస్తున్నారని నాగేశ్వరరావు అన్నారు. రాబోయే రోజుల్లో కందుకూరు నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టబోతోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టేల యానాదయ్య, పార్టీ నాయకులు మువ్వా మల్లికార్జున, శోభన్ బాబు, చిట్టేల వెంకటకృష్ణ, మూలే వెంకటేశ్వర్లు, ఎల్లంకి సుబ్బరాములు, కృష్ణ, పొన్నగంటి శ్రీనివాసులు, మాధవ, వెంకటరమణ, కొండయ్య, గుండ్లపల్లి శివ, రవి, సుబ్బారావు, వేణుగోపాల్, కామయ్య, అంకమరావు, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడి లేని విద్య అవసరం

## ఎంఈఓ కూనం సుబ్బారెడ్డి





**కందుకూరు పెన్ పవర్, జూలై 29**

విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేని విద్య అవసరమని అది కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి కూనం సుబ్బారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఇస్కాలవారి స్ట్రీట్ లోని అభ్యుదయ పాఠశాల నందు శుభ్ దిన్ భోజనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సన్నారెడ్డి సురేష్ రెడ్డి, ఎంఈఓ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమమును ఉద్దేశించి సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువులో రాణించాలని,కలలు కనడం మాత్రమే కాదు దానికి తగ్గ కృషి చేయాలనీ దీనికి గాను ప్రతీ ఉపాధ్యాయుడు కృషి చేస్తారని పేర్కొన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో అర్హులైన ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. కావున ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి వారు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల్సిందిగా కోరారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సురేష్ రెడ్డి, సుబ్బారెడ్డి లను పాఠశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అతిథుల చేతుల మీదగా విద్యార్థులకు భోజనం పెట్టించారు.ఇందులో భాగంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు వేదవతి మాట్లాడుతూ సురేష్ రెడ్డి చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఎంఈఓ సుబ్బారెడ్డి ఉపాధ్యాయులకు సహకరించిన వైనంను కొనియాడారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రతీ విద్యార్థి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని గవర్నమెంట్ పాఠశాల పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు ఎమాత్రం తీసిపోరని అన్నారు. ఈకార్యక్రమము లో ఉపాధ్యాయులు బ్రహ్మయ్య, దాసరి విజయరేఖ, ధనలక్ష్మి, నాగకుమారి, మెర్సీ ఫ్లోరెన్స్, సిఆర్పి కిరణ్, కొత్తపల్లి సురేష్, వెంకటరావు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి మొబైల్ ఫోన్ అప్పగించిన పొదిలి ఎస్.ఐ



**పొదిలి, పెన్ పవర్ జూలై 29**

తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడికి సోమవారం నాడు పొదిలి ఎస్ ఐ జి కోటయ్య అతని మొబైల్ ఫోన్ ను అప్పగించారు తన మొబైల్ ఫోన్ పోయిందని బాధితుడు పొదిలి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, ఎస్ ఐ కోటయ్య ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆదునాతనమైన టెక్నాలజీని ఉపయోగించి బాధితుడు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను పట్టుకొని అతనికి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా తన మొబైల్ ఫోన్ అప్పగించిన ఎస్ ఐ కోటయ్య, పోలీస్ సిబ్బందికి బాధితుడు తన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎస్ ఐ కోటయ్య మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు ఎటువంటి భయం లేకుండా ఆ విషయాన్ని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి, అందుకు సంబంధించిన రసీదును కూడా పొందవచ్చని చెప్పారు

## రోటరీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**చీరాల, జూలై 29,పెన్ పవర్**

రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వ ర్యంలో, నిరంతరం చేపడుతు న్న సేవా కార్యక్రమాలలో భాగం గా, విద్యార్థులకు నోటు పుస్తకా లను పంపిణీ చేశారు. చీరాల మండలపరిధిలోని,హస్తినాపురం ఎయిడెడ్ పాఠశాలలోని విద్యార్థులకు, గుర్రం మోహన రావు ఆర్థిక సహకారంతో, రూ.5 వేల విలువగల నోట్ బుక్స్ ని రోటరీ ప్రతినిధులు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో చంద లూరి బాల వెంకటేశ్వరరావు, నక్కల సురేష్ బాబు, చుక్కా శ్రీనివాసరావు, వలివేటి ముర ళీకృష్ణ, కృష్ణమూర్తి, శ్రీనివాసరా వు, ప్రసాద్, రోటరీప్రతినిధులు, స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శిక్ష సప్తహుకి విరాళం అందజేసిన కొత్తూరి సుధాకర్

**కందుకూరు పెన్ పవర్, జూలై 29**

కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 22వ తేదీ నుంచి వారం రోజులు పాటు జరుగుతూ నేటితో ముగుస్తున్న శిక్ష సప్తహు కార్యక్రమానికి ఎనిమిది వేల రూపాయలు ఆర్యవైశ్య నాయకుడు పట్టణ టిడిపి కోశాధికారి కొత్తూరి సుధాకర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి మాట్లాడుతూ శిక్షా సప్తాహు కార్యక్రమం సోమవారం తిధి ముగింపు సందర్భంగా విద్యార్థులకు భోజనంలో కి స్వీటు, పెరుగు కోసం ఎనిమిది వేల రూపాయలు అందజేశారని అన్నారు.ఆర్యవైశ్యులు ఎప్పుడూ సేవా కార్యక్రమంలో ముందుంటారని సుధాకర్ ను అభినందించారు. ఉపాధ్యాయులు విప్రనారాయణ మాట్లాడుతూ తన మిత్రుడు కొత్తూరు సుధాకర్ రావు విద్యార్థులకు సేవా కార్యక్రమం చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని విప్రనారాయణ ఆకాంక్షించారు. అనంతరం సుధాకర్ రావును ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ



సిబ్బంది ను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ తలపనేని శ్రీనివాసులు, రమణయ్య, పెరుగు ప్రసాదరావు, మురళీకృష్ణ, బాపయా తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశంలో రక్తదానం శిబిరం







**కందుకూరు పెన్ పవర్, జూలై 29**

ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు మరోసారి రక్తదానంతో ప్రాణదాతలుగా నిలిచారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. కావలి, కందుకూరు ఏరియా వైద్యశాలల ఆధ్వర్యంలో సోమవారం కాంప్ జరిగింది. ప్రకాశం ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ లు నేతృత్వం వహించారని ఆయన చెప్పారు. మొత్తం 40 మంది విద్యార్థినీ, విద్యార్థులు నమోదు చేసుకోగా 35 మంది రక్తదానం చేశారని ఎన్ఎస్ఎస్ ఆఫీసరు ఏడుకొండలు వెల్లడించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ ప్రభుత్వ జిల్లా వైద్యశాలు, రెడ్ క్రాస్, పోలీసుల అమర దినోత్సవ సందర్భంగా తమ విద్యార్థులు వందల సంఖ్యలో రక్తదానం చేస్తుంటారన్నారు. ఒక వ్యక్తి రక్తదానంతో మరో వ్యక్తికి ప్రాణదాత అవుతారని, విద్యార్థి జీవితంలో ఇదో సార్థకతగా భావించాలన్నారు. భవిష్యత్ లో కాలేజీ నిర్వహించే శిబిరంలో వంద మంది కనీసం రక్తదానం చేసేలా ఎన్ఎస్ఎస్, ఎన్సిసి నిర్వాహకులు ప్రోత్సహించాలని రామయ్య ఉద్బోధించారు. గతంలో కాలేజీలో నిర్వహించే రక్తదాన శిబిరాలలో ఎక్కువ మంది విద్యార్థుల బ్లడ్ గ్రూప్ లను రికార్డ్ చేసి, స్థానిక వైద్యశాలల్లో పేషంట్లకు మొత్తం అవసరమైనప్పుడు విద్యార్థుల ఆసక్తి మేరకు రోగులకు రక్తదానం చేయించే కార్యక్రమాన్ని పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. రవికుమార్, ఫస్ట్ ఇయర్ ఓవరాల్ ఇన్చార్జి జి. ప్రసాద్, ప్రభుత్వ వైద్యశాలలకు చెందిన డా. ఎం. డి. షావుద్దీన్ ( మెడికల్ ఆఫీసరు )డా. వెంకటరెడ్డి (సివిల్ సర్జిన్ కందుకూరు ) డా. విజయవాణి (మెడికల్ ఆఫీసరు ) లాబ్ టెక్నీషియన్లు రామారావు, ఐ. రాజ శేఖర్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రక్తదాతలైన విద్యార్థులకు డ్రింక్, బిస్కెట్లు వైద్యులు పంపిణీ చేశారు. అలాగే వారికి ప్రశంసా పత్రాలను రామయ్య అందజేసారు.

# పలు పాఠశాలల్లో పీఎం పోషన్ తిథి కార్యక్రమాలు విజయవంతం

దాతల సహకారంతో సహపంక్తి భోజనాలు ఏర్పాటు

శిక్షా సప్తాహ్ వారోత్సవాల్లో భాగంగా -శుభదినం భోజనం కార్యక్రమాలు అమలు

కొమరోలు మండల విద్యాశాఖా ధికారి 2. బొర్ర వెంకటరత్నం






**కొమరోలు పెన్ పవర్ జూలై 29**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న శిక్షా సప్తాహ్ వారోత్సవాలలో భాగంగా చివరి రోజైన సోమవారం మండలంలోని అన్ని పాఠశాలలో పీఎం పోర్షన్ తిథి (శుభ దిన్ భజన్) కార్యక్రమాలను నిర్వహించినట్లుగా కొమరోలు మండలం విద్యాశాఖాధికారి 2 బొర్ర వెంకటరత్నం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శిక్షా సప్తాహ్ వారోత్సవాలను నిర్వహిస్తున్నది. దీనితో కొమరోలు మండలంలోని అల్లినగరం, కొమరోలు రాజుపాలెం ఎడమ కళ్ళు తాడిచర్ల మోటు చింతలపల్లి తదితర అన్ని గ్రామాలలోని పాఠశాలలో వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు .వారోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం పాఠశాలల్లో దాతల సహకారంతో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలని ఎం డి ఎం అండ్ ఎస్ ఎస్ డైరెక్టర్ ఆదేశించారు. దీనితో కొమరోలు మండలంలోని పాఠశాలల్లో సోమవారం పీఎం పోషన్ తిథి కార్యక్రమాలను నిర్వహించారు .అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన శుభదిన్ భోజన్ నిర్వహణకు ప్రకాశం జిల్లా పొదిలి యూనిట్ గాండ్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిట్యం శెట్టి కృష్ణారావు ,కోటేశ్వరి దంపతులు సహకరించారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురు స్వామి తెలిపారు .దాతలు చిట్టెం శెట్టి కృష్ణారావు కోటేశ్వరి దంపతుల ఆర్థిక సహాయంతో పాఠశాలలోని విద్యార్థులు ,ఉపాధ్యాయులకు సోమవారం మధ్యాహ్నం పాయసం, పలావు ,కుర్మ, అరటి పండ్లతో సహపంక్తి భోజనం ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. కార్యక్రమం నిర్వహణకు సహకరించిన దాతలకు హెచ్ఎం గురుస్వామి ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ షేక్ అప్సర్ భాష పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు . ఎడమకల్లులోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన పీఎం పోషన్ తిథి కార్యక్రమ నిర్వహణకు రిటైర్డ్ ఉపాధ్యాయులు షేక్ ఖాజావలి సహకారం అందించారని, ఆయన సహకారంతో విద్యార్థులకు ఉపాధ్యాయులకు పలావు ,చికెన్, గోంగూర ,పెరుగు తదితర వాటితో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశామని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. దాత ఖాజావలికి ఆయన ధన్యవాదాలు తెలిపారు .తాటిచెర్ల మోటులోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటుచేసిన పీఎం పోషన్ తిది కార్యక్రమ నిర్వహణకు కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు యాదవ్ సహకారం అందించారని ఆయన సహకారంతో మధ్యాహ్న భోజనంలో పాఠశాలల్లోని 200 మంది విద్యార్థులకు ఉపాధ్యాయులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. కొమరోలు మండలంలోని అన్ని పాఠశాలల్లో సోమవారం పీఎం పోషన్ తిథి కార్యక్రమాలు విజయవంతమయ్యాయని ,ఆ కార్యక్రమాలకు ఆయా గ్రామాల్లోని గ్రామ పెద్దలు ,పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ లు హాజరై తమ అమూల్య సలహాలు ఇచ్చారని ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం తెలిపారు .ఆ కార్యక్రమాలను ఎంఐఎస్ కోఆర్డినేటర్ పి వెంకటేశ్వర్లు ,డేటా ఎంట్రీ ఆపరేటర్ రవీంద్రారెడ్డి, సిఆర్పిలు రామాంజి, పుల్లయ్య ,ఆంజనేయులు ఆదినారాయణ తదితరులు పర్యవేక్షించారని ఎంఈఓ తెలిపారు.

## అన్నదాన కార్యక్రమాన్ని తిరిగి పున:ప్రారంభించిన కండ్లగుంట, సిద్దు, శ్రీను







**కావలి పెన్ పవర్ జూలై 29**

కావలి పట్టణంలో పేద ప్రజల ఆకలి తీర్చాలని ఒక మంచి ఆలోచనతో జనసేన నాయకుడు సిద్దు కావలి పట్టణంలోని ఏరియా వైద్యశాల వద్ద గత రెండున్నర సంవత్సరాల నుండి పవనన్న క్యాంటీన్ నిర్వహించి ప్రతిరోజు కావలి చుట్టుపక్కల ప్రాంతాల నుండి వైద్యం కోసం ఏరియా వైద్యశాలకు వచ్చే పేదల ఆకలి తీరుస్తూ ఉన్నారు. ఎన్నికల సమయంలో కొన్ని రోజులు ఈ కార్యక్రమానికి ఆటంకం ఏర్పడినందు వలన తిరిగి మరలా సోమవారం నుండి డొక్కా సీతమ్మ పేరుమీద డొక్కా సీతమ్మ క్యాంటీన్ ను పునః ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అనంతరం కండ్లగుంట మధుబాబు నాయుడు, దేవరకొండ శ్రీను మాట్లాడుతూ, పేదలకు కొంతైనా కడుపు నింపాలనే ఉద్దేశంతో ఉచిత క్యాంటీన్ ని ప్రారంభించడం గొప్ప విషయం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మధుసూదన్ రెడ్డి, రాము, రమేష్, జనసేన నాయకులు సాయి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో డిబిఎస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రతిభ కనపరిచిన క్రీడా రత్నాలు

కృషి, పట్టుదల ఉంటే లక్ష్యం సాధ్యం

కరస్పాండెంట్ దామిశెట్టి



**కావలి పెన్ పవర్ జూలై 29**

కావలి పట్టణంలో స్థానిక మద్దూరు పాడులో డివిఎస్ పాలిటెక్నిక్ కళాశాల జులై నెల 27 ,28 తేదీల్లో కడప జిల్లా వేంపల్లి లో జరిగిన రాష్ట్ర స్థాయి టార్గెట్ బాల్ పోటీలలో డి.బి.ఎస్ పాలిటెక్నిక్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థిని కొండూరు మల్లేశ్వరి ఘనవిజయం సాధించి అనంతరం జైపూర్ లో జరిగే జాతీయ స్థాయి, పోటీలకు మరియు భూటాన్ లో జరిగే అంతర్జాతీయ స్థాయి, పోటీలకు ఎంపిక కావడం పట్ల కళాశాల కరస్పాండెంట్ దాంశెట్టి సుధీర్ నాయుడు మరియు అధ్యాపకుల సిబ్బంది తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. అనంతరం కరస్పాండెంట్ దాంశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ, అతి చిన్న వయసులోనే జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలకు మా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని ఎంపిక కావడం ఎంతో గర్వించదగిన విషయమని తెలిపారు. క్రీడలు మానసిక ధైర్యం మరి ఆత్మస్థైర్యం పెంపొందిస్తాయని తెలియజేస్తూ, విజేత మల్లేశ్వరుని ఘనంగా అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్. టీ.వీ. రావు మాట్లాడుతూ, భారత దేశ కీర్తి ప్రతిష్టలను చాటిచెప్పే క్రీడాకారులను ప్రోత్సహించడం ప్రతి విద్యా సంస్థ బాధ్యతగా భావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి జి. రమేష్ బాబు, అధ్యాపకులు దామోదరరెడ్డి పి.డి. శివసాగర్ మరియు విద్యార్థినితండ్రి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై స్పందిస్తూ..

# సత్వరం పరిష్కరిస్తూ...





**గుడ్లూరు, పెన్ పవర్, జులై 29**

మండలం పరిధిలో ఎటువంటి సమస్యలు ఉన్నా, సంబంధిత అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, సత్వరం పరిష్కరిస్తూ, ప్రజల మన్ననలు పొందుతూ గుడ్లూరు మండల ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు ముందుకు సాగుతున్నారు. తన విధినిర్వహణతో పాటు మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై, మండల ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ తనకంటూ ఓ ప్రత్యేకతను ఆయన అలవర్చుకున్నారు. ప్రస్తుతం మండలంలో స్టాప్ డయేరియా కార్యక్రమంలో ముమ్మరంగా కొనసాగుతుంది. దీనిలో భాగంగా మండల కేంద్రమైన గుడ్లూరులో అత్యంత రద్దీ ప్రాంతం వాణిజ్య బజారులో జరుగుతున్న పారిశుధ్య పనులను ఎంపీడీఓ దగ్గర ఉండి పర్యవేక్షించారు. అదేవిధంగా మండలం పరిధిలో ఉన్న సర్పంచులను, గ్రామ సచివాలయ అధికారులను నిరంతరం అప్రమత్తత చేస్తూ, వారి పరిధిలో ఉన్న వాటర్ ట్యాంకులను, మురికి గుంతలను, శుభ్రం చేయిస్తూ నిరంతర ప్రజా సమస్యలపై ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారు. స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా మండలం పరిధిలో ఉన్న 16 సచివాలయ అధికారులకు సూచనలు చేస్తూ త్రాగునీటి క్లోరనైజేషన్ పై ఆయా గ్రామ సచివాలయ అధికారులకు అవగాహన కల్పిస్తూ, పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని, ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కూడా తమ గృహాల పరిధిలో పరిశుభ్ర వాతావరణాన్ని ఏర్పరచుకోవాలని, మురికి గుంతలు లేకుండా చూసుకోవాలని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు మండల ప్రజలకు తెలియజేశారు.

## పద్మశాలియ సంఘం నూతన అధ్యక్షులుగా బట్టు మల్లికార్జున రావు





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 29**

అద్దేపల్లి-భట్టిప్రోలు శ్రీ మార్కండేయ పద్మశాలీ బహూత్తమ సేవా సంఘం నూతన అధ్యక్షులుగా బట్టు మల్లికార్జునరావు ఎన్నికయ్యారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు నందలి కొత్తపేట లోని శ్రీ మార్కండేయ పద్మశాలి కళ్యాణమండపంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ప్రధాన కార్యదర్శిగా మురుగుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా కౌతరపు శివ నాగేశ్వరరావు, కోశాధికారిగా తిరువీదులలో బాలాజీ, సహాయ కార్యదర్శులు అందే శివప్రసాద్ లు, సంఘ గౌరవ అధ్యక్షులుగా కౌతరపు పిచ్చయ్యశాస్త్రి, మరో 16 మంది పాలకవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు మల్లికార్జునరావు మాట్లాడుతూ గత కమిటీ అందజేసిన సంఘ నిధులు రూ 16 లక్షల,4 వేల830 లను కో-ఆపరేటివ్ బ్యాంకులో డిపాజిట్ చేయాలన్నారు. పద్మశాలీల పిల్లలైన,విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు,పదవ తరగతి ఉత్తీర్ణులైన వారిలో 500 మార్కులు పైన సాధించిన వారికి ఉపకార వేతనాలు త్వరలో అందజేయనున్నట్లు మల్లికార్జున రావు తెలిపారు. భట్టిప్రోలు శ్రీ మార్కండేయ పద్మశాలి బహూత్తమ సేవా సంఘం నూతన అధ్యక్షులుగా బట్టు మల్లికార్జున రావు ప్రధాన కార్యదర్శిగా మురుగుడు సత్యనారాయణ లు ఎన్నికయ్యారు పద్మశాలి సేవా సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం రాత్రి కొత్తపేటలోని మార్కండేయ పద్మశాలి కళ్యాణ మండపంలో జరగగా ఈ సమావేశంలో 21 మంది నూతన పాలకవర్గ సభ్యులను ఎన్నుకున్నారు ఈ నూతన పాలకవర్గ సభ్యులు సోమవారం సాయంత్రం బట్టు మల్లికార్జున రావు ఇంటిలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులుగా కే శివ నాగేశ్వరరావు ట్రెజరర్ గా తిరువీధుల బాలాజీ సహాయ కార్యదర్శిగా అందే శివప్రసాద్ కౌతరపు శ్రీనివాసరావులు గౌరవాధ్యక్షులుగా కౌతరపు పిచ్చయ్య శాస్త్రి మరియు మరో పదహారు మంది పాలకవర్గ సభ్యులుగా ఎన్నికైనారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మల్లికార్జున రావు మాట్లాడుతూ గత కమిటీ అందజేసిన సంఘ నిధులు.

# ఉచిత ఇసుక పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర...

వైసీపీ ఇసుకాసురుల దందాతో ప్రభుత్వానికి తలవంపులు

జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై**

ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక విధానం అమలు చేస్తుండగా వైసీపీకి చెందిన ఇసుక అక్రమార్కులు ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆరోపించారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ఐదేళ్లు ఇష్టారీతిన అక్రమాలకు పాల్పడిన ఇసుకాసురులు కొత్త ప్రభుత్వంలోనూ ఇసుక దందా కొనసాగిస్తున్నారని, దీంతో ప్రభుత్వ ఉచిత ఇసుక విధానం ప్రకటనలకే పరిమితమైందన్న విమర్శలు వస్తున్నాయని పేర్కొన్నారు. . బినామీ పేర్లతో ఉచిత ఇసుకను బ్లాక్ చేసి గతంలోలానే విక్రయిస్తున్నారని వెల్లడించారు. అనేక ప్రాంతాల్లో గత ప్రభుత్వంలో ఇసుక మాఫియాను నడిపించిన నేతలే నేటికీ అదే రీతిలో దందా నడిపిస్తూ కూటమి ప్రభుత్వానికి తలవంపులు తెస్తున్నారని మండి పడ్డారు.

**ఉచిత ఇసుక పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర**

ఇసుకను ఉచితంగా అందించటానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంటే అక్రమార్కులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే లోడింగ్, రవాణా చార్జీలు వసూలు చేయాలని, గత ప్రభుత్వంలో జరిగినట్లు అక్రమాలు జరగడానికి వీల్లేదని పలు మార్లు స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. స్వయాన ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు సైతం వినియోగదారులు దోపిడీకి గురికాకూడదు. .. ప్రజాప్రతినిధులు, వారి బంధువులు, అనుచరులు ఇసుక విషయంలో జోక్యం వద్దు.. ప్రభుత్వానికి అప్రతిష్ఠ రాకూడదు.... సామాన్యులకు ఉచిత ఇసుక అందాలి. నిర్మాణ దారులకు లబ్ధి చేకూరాలి. .. కూలీలకు పుష్కలంగా పనులు ఉండాలని మార్గనిర్దేశం చేసినా కింది స్థాయి అధికారులు, సిబ్బందిలో మార్పు రాలేదన్నారు. దీంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక పాలసీ అభాసు పాలవుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో దందా కొనసాగించిన బ్రోకర్లు నిర్దేశించిన ప్రకారమే లోడింగ్, రవాణా జరుగుతుందని. వందలాది లారీల ద్వారా కొందరు జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. వైసీపీ హయాంలో ఇసుక మాఫియాలో పాలుపంచుకున్న వారు ప్రస్తుతం రీచ్‌ల్లో తిష్ఠ వేసి ఇసుక దందా కొనసాగిస్తున్నారని బాలాజి ఆరోపించారు. అధికారులు కలగ చేసుకొని ఉచిత ఇసుక విధానం సక్రమంగా జరిగేటట్లు చూడాలని కోరారు.

## బాలిక కుటుంబానికి అండగా ఉంటాం

బాలికతల్లిదండ్రులకు భరోసా కల్పించిన

శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి

**కావలి పెన్ పవర్ జులై 29**

కావలి పట్టణంలో తుఫాన్ నగర్ కు చెందిన తొమ్మిది సంవత్సరాల వయసుగల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన మానవ మృగానికి చట్ట ప్రకారం శిక్షపడేలా చూస్తామని సోమవారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం కావలి డిఎస్పి ఎం. వెంకటరమణ రెండో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్.కె. శ్రీనివాసరావుల కలిసి బాలిక నివాసానికి చేరుకున్న శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి బాలిక తల్లిదండ్రులను పరామర్శించారు. చిన్నారి, వారి తల్లిదండ్రులను ఇళ్ల పరిసర ప్రాంతాల్లో తీస్తున్న వారిపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు.ఏదో పరామర్శించడానికి వచ్చాము కానీ ఫోటో లు తీసి వారి కుటుంబాన్ని బయటకు తీసుకువచ్చే పనులు చేయవద్దని అన్నారు. బాలికకు సత్వరంగా న్యాయం జరిగే ల చూస్తామని కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసాని కల్పించారు. ఇటువంటివి కావలి నియోజక వర్గంలో పునరావృతం కాకుండా పోలీస్ సిబ్బందికితెలిపారు. అలాగే ఆకతాయిలను, డ్రగ్స్ సేవించేవారిని, బహిరంగ ప్రాంతాల్లో మద్యం సేవించే వారిని కట్టడి చేయాలని శాసనసభలు కావ్య పోలీస్ సిబ్బందికి తెలియజేశారు.



## 56 మంది విద్యార్థులకు స్వీట్లు, పండ్లు, విద్యా సామాగ్రి అందజేసిన

# కొత్తపేట ఉపాధ్యాయులు మనోహారం



**గుడ్లూరు, పన్ పవర్, జులై 29**

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ సూచించిన శిక్ష సప్తహ్ లో సుబ్ దిన్ - తిథి భోజనం లో భాగంగా గుడ్లూరు మండలం తెట్టు యానాది కాలనీ ప్రాథమిక పాఠశాల నందు మరియు కొత్తపేట ఏఏపీ పాఠశాలలో చదువుతున్న 56 మంది విద్యార్థులకు స్వీట్లు, అరటిపండ్లు, విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు బలపాలు, పెన్సిల్లు, క్రేయాన్స్ తదితర విద్యా సామాగ్రి ని ఎం.పీ.పీ.ఎస్ కొత్తపేట ఏ.ఏ.పీ నందు పనిచేయుచున్న పి.మనోహారం సోమవారం అందజేశారు. తొలుత తెట్టు యానాది కాలనీ లోని ప్రాథమిక పాఠశాల నందు చదువుతున్న 26 మంది విద్యార్థులకు స్వీట్లు అరటిపండ్లు, విద్యా పరికరాలు పంపిణీ చేయగా, అనంతరం కొత్తపేట పాఠశాలలో 30 మంది విద్యార్థులకు ఇవి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.తిరుపతి స్వామి, సహోపాధ్యాయులు కే.హరినారాయణ మరియు పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి సమాజ భాగస్వామ్యం ఎంతైనా హర్షనీయం

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ స్పష్టం





**పొదిలి, పెన్ పవర్ జూలై 29**

విద్యాభివృద్ధిలో సమాజాన్ని భాగస్వామ్యం చేయడం ఎంతైనా హర్షనీయమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ అన్నారు సోమవారం నాడు పొదిలి పట్టణం లోని పాత బస్టాండ్ సెంటర్లో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో నిర్వహించిన సత్పాహ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా గునుపూడి భాస్కర్ పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినిలు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత స్థానాలకు ఎదిగి, తమ తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలను సఫలం చేయాలని కోరారు అలాగే భారతదేశానికి సేవచేసే ఉన్నత పౌరులుగా విద్యార్థులు భవిష్యత్తులో ఎదగాలని భాస్కర్ ఆకాంక్షించారు ముందుగా పాఠశాల ఆవరణలో గల సరస్వతి దేవి విగ్రహానికి భాస్కర్ పూలమాల వేశారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ పి ఎస్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు ముఖ్యఅతిథిగా విచ్చేసిన భాస్కర్ ను శాలువాతో సత్క రించారు ఈ కార్యక్రమంలో పొదిలి మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, కోటి తదితరులు పాల్గొన్నారు

## హెల్మెట్ ధరించండి ప్రాణాలు రక్షించుకోండి

న్యాయ సేవాధికార సంస్థ



**కావలి పెన్ పవర్ జూలై 29**

కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ముసునూరు బైపాస్ రోడ్డు కూడలిలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ మరియు న్యాయ వాది ఇసకల సాయి ప్రసాద్ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ గురించి అవేర్నెస్ ప్రోగ్రాం ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ, వాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ వాడకం వల్ల ప్రాణ రక్షణ, మరియు తలకు గాయాలు వంటి వాటిని రక్షించు కోవచ్చు అని, ప్రస్తుత పరిస్థితుల్లో ద్విచక్ర వాహనంపై వెళ్లేవారు బజారుకు వెళ్లి తిరిగి వచ్చే లోపల ఏమి సంభవిస్తుందో తెలియని పరిస్థితుల్లో ప్రతి ఒక్క ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వారు వారి కుటుంబం సంతోషంగా జీవించేందుకు ప్రమాదాల నుండి రక్షించుకునేందుకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు, అంతేకాకుండా చట్టపరిధిలో కూడా జరిమానాలు విధించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి, ద్విచక్ర వాహనదారులు, టీచర్లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీపడేప్రశక్తే లేదు

ప్రజా సమస్యలను తమ దృష్టికి తీసుకు రండి

అధికారులతోసమీక్ష

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు, పెన్ పవర్ జూలై 28**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గంలోని ఆరు మండలాల పంచాయతీ రాజ్ మరియు యానిమల్ హస్బెండరీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటి వరకు ఎటువంటి సమస్యలు పెండింగ్ లో ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీపడే ప్రశక్తే లేదని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పరంగా పూర్తి సహకారం ఉంటుందన్నారు. సమస్యల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు గ్రామాల్లో ఉత్పన్నమయ్యే సమస్యల పరిస్కారమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.



# సమస్యల పరిష్కారానికి మీకోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రతి సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి.

సమస్యల పరిష్కారానికి సత్వర కృషి చేయాలి.

ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలి.

కొమరోలు తాసిల్దార్ మల్లికార్జున్ నాయుడు.






**కొమరోలు పెన్ పవర్ జూలై 29**

కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న మీ కోసం కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొమరోలు తాసిల్దారు మల్లికార్జున నాయుడు పేర్కొన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ సందర్భంగా ఈ రెండు అర్జీలు అందాయని, వాటిల్లో ఒకటి కొమరోలు లో ఆర్టీసీకి కేటాయించిన బస్టాండ్ స్థలాన్ని కొందరు ఆక్రమించుకొని కాంప్లెక్స్ లో నిర్మించారని ,వెంటనే చర్యలు తీసుకుని అక్రమ కట్టడాలను తొలగించి ఆర్టీసీ బస్సులకు, ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని పేర్కొంటూ చలిచీమల రామయ్య అర్జీ అంద జేశారని ఆయన తెలిపారు. కొమరోలు మండలం రాజుపాలెం నకు చెం దిన రహీమున్నిసా బీబీ అర్జీ అందజేస్తూ తన పొలాన్ని ఆన్లైన్ చేసి పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారని తాసిల్దార్ చెప్పారు .కాగా తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న మీ కోసం కార్యక్రమానికి మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రజలు అందజేస్తున్న అర్జీలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు,. ప్రజా సమస్యలను పరిష్కరించి వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు , ప్రభుత్వ ఆశయాన్ని అమలు చేసేందుకు మండలంలోని అన్ని శాఖల అధికారులు తోడ్పాటు అందించాలని ఆయన కోరారు .ఆ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు

# బస్సు సౌకర్యం కల్పించండి

రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యం రాధాకృష్ణ



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 29**

రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా మాత్రమే మహిళా ఉచిత బస్సు ప్రయాణ హామీ లక్ష్యం నెరవేరుతుందని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యం రాధాకృష్ణ అన్నారు. ఎన్నికల సమయంలో తెలుగు దేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రకటించిన మేనిఫెస్టో లో ప్రధానమైన దైన మహిళల ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమం ద్వారా మహిళలకు ముఖ్యంగా చిన్న ఉద్యోగులు,చేతి వృత్తులు, చిరు వ్యాపారాలు, పారిశ్రామిక కూలీలుగా జీవనం సాగించే వారికి ఈ పథకం సహాయకారి అవుతుందని భావిస్తున్నారని అన్నారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ పథకాల పట్ల ఆకర్షితులై కూటమికి మూకుమ్మడిగా ఓట్లు వేసి గెలిపించిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గెలిపించిన మహిళలకు ఎటువంటి ఆంక్షలు పెట్టకుండా ఈ రెండు పథకాలు విజయవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు ప్రయాణం కేవలం పల్లె వెలుగు బస్సులు లోనే కాకుండా సెమీ లగ్జరీ, లగ్జరీ బస్సులలో కూడా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఉచిత గ్యాస్ సిలిండర్లు కూడా కేవలం మూడు ప్రధాన పండుగల సమయంలో మాత్రమే ఇస్తారనే ప్రచారం నిజం కాదని చెప్పి మహిళల్లో ఉన్న అనుమానాలు నివృత్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీదనే ఉందని రాధాకృష్ణ అన్నారు.హారతులు పట్టిన మహిళలను నిరాశ పరచకుండా వీలైనంత త్వరగా రెండు పథకాలతో పాటు సూపర్ సిక్స్ లోని అన్ని హామలు నెరవేర్చి ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ విభాగం కార్యదర్శి షేక్ నసురుద్దీన్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాటూరి కోటేశ్వరరావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్, మైనారిటీ సెల్ పట్టణ కార్యదర్శి షేక్ ఉమర్ అలీ, యువజన కాంగ్రెస్ నాయకులు జొన్నల రాజశేఖరరెడ్డి షేక్ సుబాని, తదితరులు పాల్గొన్నారు.

## శివ ప్రియ నగర్ ప్లాట్ల యాజమానులకు న్యాయం చేస్తాము - ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 29**

గత 3 దశాబ్దాలుగా పలు సమస్యలతో సతమతమవుతున్న శివప్రియ నగర్ ప్లాట్ల యాజమానుల ఇబ్బందులను అన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తానని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.సోమవారం శివప్రియ నగర్ ప్లాట్ల యాజమానులు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని వారి నివాసంలో కలిసి వారి సమస్యలు విన్నవించుకోవడం జరిగింది. ప్లాట్లకు వేసిన రోడ్లను పలువురు ఆక్రమించడం జరిగిందని, పట్టణంలో మురుగు నీరు కుప్పగంజి వాగుకు వెళ్ళే మార్గం మూసుకుపోవడంతో , ప్లాట్లలో మురుగు నీరు నిలిచిపోయిందని, కొందరు ప్లాట్ల యాజమానులు జంగిల్ క్లియరెన్స్ చేసుకోకపోవడంతో పాములు తిరుగుతున్నాయని, ప్లాట్ల నంబర్లు మార్చి అక్రమ రిజిస్ట్రేషన్ల కు కొందరు పాల్పడ్డున్నారని ప్రత్తిపాటి పుల్లారావు కు వివరించారు. కొద్ది రోజుల వ్యవధిలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని వారికి ప్రత్తిపాటి హామీ ఇవ్వడంతో ప్లాట్ల యాజమానులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

## క్రికెట్ పోటీల్లో సెమీ ఫైనల్స్‌కు చేరిన వి.యన్.జి.హై స్కూల్ విద్యార్థులు




**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,29**

ప్రకాశం జిల్లా ఒంగోలులోని స్థానిక నెల్లూరు బస్టాండ్ డి.ఆర్.ఆర్.ఎం. మున్సిపల్ స్కూల్ మైదానంలో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న స్వాతంత్ర దినోత్సవ స్కూల్ లెవెల్ క్రికెట్ ఫుట్ బాల్ క్రీడా పోటీలు ఉత్సాహ భరిత వాతావరణంలో జరుగుతున్నాయి. క్రికెట్ పోటీలలో వి ఎన్ జి హై స్కూల్ సంతపేట విద్యార్థులు డి ఆర్ ఆర్ ఎం మున్సిపల్ హై స్కూల్ విద్యార్థుల మీద భారీ విజయం సాధించారు. వి ఎన్.జి. విద్యార్థులు ఫైనల్స్ కు చేరినట్లు ఆర్గనైజర్ చిక్కాల కిరణ్ కుమార్ తెలియజేశారు. వి ఎం జి హై స్కూల్ ప్లేయర్ నిఖిల్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ఆటలు పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జయ సింహా రెడ్డి జన్మదిన వేడుకలు

షేక్ హాజీ గౌస్ జయ సింహాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు





**పెన్ పవర్ పాముర జూలై 29**

పట్టణంలోని ప్రాథమిక ఉర్దూ పాఠశాల నందు సోమవారం ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తనయుడు జయ సింహారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినా షేక్ హాజీ గౌస్ . ఈ సందర్భంగా హాజీ గౌస్ మాట్లాడుతూ జయ సింహా రెడ్డి కు ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. అనంతరం ప్రాథమిక ఉర్దూ పాఠశాల నందు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పిల్లలకు వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌస్ బాషా, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఖాజా రహమతుల్లా, చిన్న హజరత్, కోడిగుంపల నాయిబ్ రసూల్ , డోలా శేషు, ఆర్‌ఆర్ రఫీ, పత్తు మస్తాన్, అస్లీమ్, ఖజా రంతుల్లా, మాచర్ల రహిమాన్, జిలాని, నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించిన ఎస్.డి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాదిగాని గురు నాథం

జాతీయస్థాయిలో చీరాల కీర్తి ప్రతిష్టలు పెంచిన నేత

**చీరాల, జూలై 29,పెన్ పవర్**

వైసీపీ అధినేత జగన్ చేపట్టిన ధర్నా కు మించిన స్పందన, ఎన్డీఏ కూటమికి మద్దతుగా, సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మాదిగాని గురునా థం చేపట్టిన ఆందోళన, ధర్నా కార్యక్రమాలు, విజయవంతం కావడం చాలా ఆనందంగా ఉం దని, ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతిని ధి, ఆంధ్ర ప్రదేశ్ విశ్వబ్రాహ్మణ రాజకీయ చైతన్య వేదిక అధ్య క్షులు, తెలుగుదేశం పార్టీ సీని యర్ నేత పట్నాల హరిబాబు విశ్వకర్మ హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అకృత్యాలను ఎండగట్టి, రాజ్య సభ సభ్యునిగా ఉన్న విజయ సాయిరెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఢిల్లీలో రాష్ట్రపతికి, రాజ్యసభ చైర్మన్ కు, వినతి ప త్రాలు అందించి,విజయవంతం గా తిరిగి వచ్చిన మాదిగాని గురునాథంకు, నేతలు అభినం దనలు తెలిపారు.సోషల్ డెమో క్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు అయిన మాదిగాని గురునాథం చీరాల వాసి కావడంతో, జాతీ యస్థాయిలో చీరాలకు కీర్తి ప్రతిష్టలు పెంచారని, చీరాల ప్రాంతవాసులు అభినందిస్తు న్నారు. విజయవాడలో ఏర్పా టు చేసినకార్యక్రమంలో, పట్నా ల హరిబాబు ఆధ్వర్యంలో,



మాదిగాని గురునాథం, మాజీ కార్పొరేటర్ నరసింహ చౌదరి లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎన్ డిఏ కూట మి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి గట్టి కృషి చేస్తాం

మర్రిపూడి తెలుగుదేశం నాయకులు

**పొదిలి, పెన్ పవర్ జూలై 29**

మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి గట్టి కృషి చేస్తామని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చే రెడ్డి నర్సారెడ్డి, రాష్ట్ర రైతు కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు జి హనుమారెడ్డిలు హామీ ఇచ్చారు సోమవారం నాడు అక్కడి పాఠశాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన తిథి భోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు విద్యాభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతనిస్తున్నాయన్నారు పాఠశాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు, అదనపు గదుల నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ, టిడిపి సీనియర్ నాయకులు సిహెచ్ నర్సారెడ్డి, బీసీ నాయకులు కే మోహన్ రావు, ఎస్సీ విభాగం నాయకులు కే జాన్, కే రూబెన్, జి కోటయ్య, జి రామయ్య, ఎన్ నరసయ్య తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో ప్రతిభ కనబరచిన

# అల్లినగరం విద్యార్థి అయాన్

### విజయవాడలోని అయానా కన్వెన్షన్ హాల్ లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహణ

### అండర్ 9 విభాగంలో పాల్గొన్న దాదాపు 500 మంది విద్యార్థులు

### షేక్ మొహమ్మద్ అయాన్ కు మూడో బహుమతి -పలువురు అభినందనలు.

### గణిత శాస్త్రంలో నైపుణ్యాభివృద్ధికి అబాకస్ దోహదం.








**కొమరోలు పెన్ పవర్ జూలై 28**

విజయవాడలో ఆదివారం నిర్వహించిన అబాకస్ రాష్ట్రస్థాయి పోటీలలో కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన స్వర్గీయ షేక్ మునాఫ్ మనుమడు మొహమ్మద్ అయాన్ ప్రతిభ కనబరిచి మూడో బహుమతికి ఎంపికయ్యాడు. సిప్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర జాతీయ స్థాయిలో అకాడమీలు ఉన్నాయి. సదర అకాడమీలు విద్యార్థులకు గణిత శాస్త్రంలో నైపుణ్యం పెంపొందించేందుకు అబాకస్ శిక్షణ ఆన్లైన్, ఆఫ్ లైన్ ద్వారా ఇస్తున్నారు. సదరు అబాకస్ శిక్షణ పొందిన విద్యార్థులు గణిత శాస్త్రంలో మేధావులుగా అభివృద్ధి చెందగలరు. తక్కువ సమయంలో గణిత శాస్త్రంలో అత్యధిక సమస్యలను పరిష్కరించేందుకు అబాకస్ ఎంతగానో దోహదపడుతుంది .కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన స్వర్గీయ షేక్ మునాఫ్ రెండవ కుమారుడు షేక్ మొహమ్మద్ రఫీ నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో ప్రభుత్వ అధ్యాపకునిగా పనిచేస్తున్నాడు. కోడలు షర్మిల బేగం ఎమ్మెస్సీ బీఈడీ చేసి కొంతకాలం ఆళ్లగడ్డలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేశారు. మహమ్మద్ రఫీ, షర్మిల బేగం ల కుమారుడు మహమ్మద్ అయాన్ ఆళ్లగడ్డ లోని శ్రీ చైతన్య విద్యాసంస్థలో ఐదవ తరగతి చదువుతున్నాడు .అయాన్ గత కొంతకాలంగా సిప్ లో భాగమైన కదిరి బ్రాంచ్ ద్వారా అబాకస్ శిక్షణ ఆన్లైన్ ద్వారా పొందుతున్నాడు. కాగా అబాకస్ రాష్ట్రస్థాయి పోటీలు ఆదివారం విజయవాడ లోని అయానా కన్వెన్షన్ హాలులో (త్రీ స్టార్ హోటల్) నిర్వహించారు. వాటిల్లో 11 లెవెల్స్ కు సంబంధించిన పోటీలను




సిప్ యాజమాన్యం నిర్వహించారు. అందులో లెవెల్ టు, అండర్ 9 విభాగంలో దాదాపు 500 మంది చిన్నారులు పోటీల్లో పాల్గొనగా వారిలో మహమ్మద్ అయాన్ ప్రతిభ కనపరచి రాష్ట్రస్థాయిలో మూడో బహుమతికి ఎంపికయ్యాడు. ఆ సందర్భంగా సిప్ సంస్థ నిర్వాహకులు మహమ్మద అయాన్ కు బహుమతి అందజేసి అభినందించారు. ఆఫ్ లైన్ ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు సాధారణంగా పోటీ పరీక్షలలో తమ ప్రతిభను కనపరుస్తారని, అయితే ఆన్లైన్ ద్వారా శిక్షణ పొందిన వారిలో పోటీ పరీక్షలో ప్రతిభ కనపరచడం అరుదుగా జరుగుతుందని, అయితే ఆన్లైన్ ద్వారా శిక్షణ పొందిన మహమ్మద్ అయాన్ రాష్ట్రస్థాయి మూడవ బహుమతికి ఎంపిక కావడం హర్షనీయం, అభినందనీయమని అబాకస్ పోటీల నిర్వాహకులు పేర్కొన్నారు. గత రెండేళ్ల క్రితం ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయిలో ఆళ్లగడ్డలో నిర్వహించిన చెస్ పోటీలలో మహమ్మద్ అయాన్ తన ఏడేళ్ల వయసులో పాల్గొని తన ప్రత్యర్థి అయిన 30 సంవత్సరాలు వయస్సు కలిగి అప్పటికే ఎన్నో విజయాలు సొంతం చేసుకున్న క్రీడాకారున్ని ఓడించి జిల్లా జడ్జి చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు. అబాకస్ కాంపిటీషన్ పోటీలలో రాష్ట్రస్థాయిలో విజేతగా నిలిచిన మహమ్మద్ అయాన్ ను ఆళ్లగడ్డలోని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఉపాధ్యాయులు, అయాన్ తల్లిదండ్రులు మహమ్మద్ రఫీ ,షర్మిల బేగం, నాయనమ్మ మహబూబ్ లాల్ ,పెదనాన్న చాంద్ బాషా, పెద్దమ్మ ఆషా,సోదర సోదరీమణులు అల్లినగరంలోని అయాన్ తాతయ్యలు (గోల్కొండ బ్రదర్స్) అమ్మమ్మలు, మామయ్యలు, బంధుమిత్రులు అభినందించారు. కాగా తనకు ఆన్లైన్ ద్వారా శిక్షణ ఇచ్చి, అబాకస్ లో మెలుకువలు నేర్పించి, బహుమతి పొందేందుకు సహకరించిన మాధవి మేడంకు, తనకు అన్ని విధాలుగా తోడ్పాటు, శిక్షణ ఇచ్చిన తల్లిదండ్రులకు మహమ్మద్ అయాన్ కృతజ్ఞతలు తెలిపాడు.

## ముక్కు జయసింహ జన్మదిన వేడుకలు



**పెన్ పవర్ పామూరు జూలై 29**

జయసింహ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మెంట నరసింహారావు అన్నారు. సోమవారం మమ్మీ డాడీ సెంటర్ నందు ముక్కు జయసింహ జన్మదిన వేడుకలు కేక్ కటింగ్ కార్యక్రమం తెదేపా నాయకులు మంట నరసింహులు ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముందుగా జయ సింహాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి కేక్ ను నాయకులకు పంచిపెట్టారు టపాకాయలు పిలిచారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మెంట నరసింహారావు, నర్సింగ్ సాంబయ్య, పిడుగు శీను, బండ్ల నారాయణ, ఏల్చూరు కొండలరావు, వాయునేని రాఘవ, ఉసా మధు, మధు, శీను, నాయబ్ రసూల్, జి.వెంకటేశ్వర్లు, ఇమ్మడిశెట్టి శ్రీనివాసులు, చరణ్, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వంలో ముందు నిలిచిన వారికి అభినందన



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 29**

రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు ఈనెల 18 నుండి 28 వరకు నిర్విరామంగా జరిగిందని వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వూసా రాజేష్ అన్నారు.సోమవారం భట్టి ప్రోలు ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో కొ ల్లూరు మండల అధ్యక్షులు బొందలపాటి చలమయ్య 500 ప్లస్ కాగా, పెరవలి పాలెం కు చెందిన దాసరి రమేష్ 425 ప్లస్ అయ్యారని, కుచ్చెర్ల పాడు గ్రామానికి చెందిన గాజుల తిరుమలరావు180 ప్లస్ లో నిలిచారని ఈ ముగ్గురిని జిల్లా అధ్యక్షులు అభినందించారని రాజేష్ తెలిపారు.

## ప్రతి నెల 1 తారీఖున జీతాలు చెల్లించాలి

**గాజువాక:పెన్ పవర్, జూలై 29**

విశాఖ స్టీల్ ఉద్యోగులకు ప్రతినెల 1వ తారీఖున జీతాలు చెల్లించాలని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి డిమాండ్ చేశారు. కార్యకర్తల సమావేశంలో యు రామస్వామి మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తారీకు జీతం చెల్లించడం యాజమాన్య కనీస బాధ్యత అని ఆయన అన్నారు. ఈ బాధ్యతను గాలికొదిలి యాజమాన్యం కరుణ కటాక్షాలతో జీతాలు చెల్లిస్తున్నాయని, చెప్పడమంటే ఎనకటికి ఎవడో ఆలికి అన్నం పెడుతున్నాను అన్న చందంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. సకాలంలో జీతాలు చెల్లించని కారణంగా బ్యాంకు లోనులపై డిఫాల్ట్ అవుతూ కార్మికులు తీవ్ర మనస్థాపానికి గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం తన వద్ద డబ్బు లేదని కార్మికులను మభ్యపెడుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఉద్యోగులకు వేతనాలు సకాలంలో చెల్లించకుండా, పి ఎఫ్, త్రీఫ్ట్ సొమ్ము జమచేయకుండ ఆ సొమ్మును యాజమాన్యం పెట్టుబడిగా వినియోగించుకోవడం దుర్మార్గం అని అధ్యక్షులు వై టి దాస్ అన్నారు. ప్రతి నెల 1 వ తేదీన జీతాలు చెలించాలి అనే ప్రధాన డిమాండ్ తో జులై 30 తేదీ స్టీల్ ప్లాంట్ ఈడి వర్క్స్ భవనం ఎదుట ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ధర్నా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. దీనిలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ఒకటో తారీకు జీతాలు ఇవ్వకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు కె గంగాధర్, నీలకంఠం, బొంజు బాబు, శ్రీనివాసరెడ్డి, కొండబాబు, దుర్గాప్రసాద్, పెంటయ్య తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## పెన్ పవర్ కథనానికి స్పందించిన జిల్లా అధికారి

### కేజీబీవి విద్యాలయాన్ని సందర్శించిన జీసీడీఓ మాధవి లత



**కొనకనమిట్ల పెన్ పవర్ జూలై 29**

గొట్లగట్టు కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని జిల్లా అధికారి జీసిడీఓ మాధవి లత సోమవారం సందర్శించారు.ఇటీవల పెన్ పవర్ దిన పత్రికలో వచ్చిన మెనూ అమలులో లేని కస్తూర్బా గాంధీ విద్యాలయం అనే కథనం ప్రచురితమైంది.ఈ కథనం మేరకు జిల్లా అధికారి జీసీడిఓ మాధవి లత కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి హాస్టల్ పరిసరాలను, తరగతి గదులను పరిశీలించారు. ముందుగా పాఠశాల రికార్డులు పరిశీలించి హాస్టల్లోని విద్యార్థులతో మాట్లాడి వసతులు, మెనూ పరంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పాలని,హాస్టల్లో విద్యార్థులకు మెనూ కూడా సక్రమంగా అమలు చెయ్యాలని సూచించారు. హాస్టల్లో పనిచేసే సిబ్బందితో మాట్లాడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ,పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాఘవ సురేఖ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తలపై దాడులు మాని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయండి...

**ప్రజలకు అన్యాయం జరిగితే శాంతియుతంగా పోరాటం చేస్తాం......**

**ప్రజలు ఎంతో ఆశతో ఎన్నుకున్నారు,**

**నమ్మకాన్ని వొమ్ము చేయకండి.....**



**నాతవరం పెన్ పవర్ (జులై 29)**

వైసీపీ కార్యకర్తలపై దాడులు మాని ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సెక్స్ పథకాలను నెరవేర్చే పనిలో ఉండాలని నర్సీపట్నం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ వ్యాఖ్యానించారు.సోమవారం మండలంలో గల వైబి.పట్నం గ్రామంలో 2024 సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ జరిగిన రోజున టిడిపి చేతుల్లో దాడిలో గాయపడిన చుక్కా రాంబాబుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి మంజూరు చేసిన 50 వేల రూపాయలు చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఉమా శంకర్ గణేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు ఆశపడి ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించడం జరిగిందని అన్నారు.జగన్మోహన్ రెడ్డి ఎంతో మంచి చేసినప్పటికీ,అందరికీ పార్టీలతో సంబంధం లేకుండా అన్ని పథకాలు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వం వస్తే మరింత బాగుంటుందనే ఉద్దేశంతో ఎంతో ఆశతో ఎన్నుకోవడం జరిగిందని,అయితే ప్రజలకు ఏదైతే సూపర్ సెక్స్ పథకాలు ఇస్తానని వాగ్దానాలు చేశారో వాటిని నెరవేర్చే పనిలో ఉండాలి తప్ప వైసిపి కార్యకర్తలపై దాడులు చేయడం సమంజసం కాదని అన్నారు.ప్రతి వైసిపి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలియజేశారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసి పాత్రుడు,ఎంపీపీ సాగిన లక్ష్మణ్ మూర్తి,వైస్ ఎంపీపీ పైల సునీల్, మండల పార్టీ అధ్యక్షులు లగుడు నాగేశ్వరరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శెట్టి నూకరాజు,గన్నవరం పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు గొర్లె వరహాల బాబు,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు బండారు నాయుడు,స్థానిక సర్పంచ్ గొర్లె సత్యవేణి,గన్నవరం సర్పంచ్ బొడ్డు సత్యనారాయణ,అడిగర్ల నాయుడు బాబు,ఎంపిటిసిలు,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో అస్తవ్యస్తంగా మారిన ప్రజల జీవనం

### గత ప్రభుత్వం నిర్వాహకంతో

**గిద్దలూరు పెన్ పవర్ జూలై 29**

గిద్దలూరు నియోజకవర్గంలోని 6 మండలాల్లో ఉన్న పలు గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారింది. చాలా గ్రామాలలో నీటి మోటర్లు చెడిపోయి అవి మరమ్మతులకు నోచుకోక ప్రజలు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కాకుండా పలు గ్రామాలలో వీధి దీపాలు కూడా వెలగక ప్రజలు రాత్రిపూట బిక్కుబిక్కుమంటు జీవనం సాగిస్తున్నారు.అవసరమైన గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు వేయవలసి ఉండగా రోడ్లు వేయకపోవడంతో కొద్దిగా పాటి వర్షాలకే బురదమయంగా మారి ఆ రోడ్డుపై ప్రయాణించేందుకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విస్మరించారని గ్రామీణ ప్రాంతాల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.ప్రస్తుతం ప్రభుత్వం మారింది కాబట్టి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఈ సమస్యలన్నిటిపై దృష్టి



సారిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శుల నుంచి ఏ గ్రామంలో ఎటువంటి సమస్య ఉందో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నివేదికలు తెప్పించుకుంటే గ్రామీణ ప్రాంతాలలో ఎన్ని సమస్యలు ఉన్నాయో



ఎమ్మెల్యేకు తెలుస్తాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. సాధ్యమైనంత త్వరగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రజలు ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని కోరుతున్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com